

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | అక్టోబర్ 27,2023 | www.navatelangana.com

వలసల జిల్లా నుంచి
ప్రాజెక్టుల ఖిల్లా

- దళితులు బీసీలు మైనార్టీలకు మహర్దశ
- తెలంగాణ పూల పొదరిల్లు కావాలి
- వనపర్తి ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్





నవ తెలంగాణ- మహబూబ్‌గర్ ప్రాంతీయ ప్రతినిధి/ వనపర్తి రూరల్

సాగు భూములు పచ్చబడాలి ఆహార ధాన్యాల భాండాంగారంగా తెలంగాణ పూల పొదరిల్లుగా వర్ధిల్లాలని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. పాలమూరు విద్యార్థులు ఎవరైనా మెడిసిన్ చదవాలంటే పొరుగు రాష్ట్రాలకు పరుగులు పెట్టేవారని ఇప్పుడు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే ఐదు మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అడిగిన ప్రస్తుతం కళాశాల బైపాస్ రోడ్డు పనులకు ఎన్నికలు పూర్తికాగానే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళితులు బీసీలు, మైనార్టీలు రైతులకు మహర్దశ వచ్చిందన్నారు. వీరితోపాటు అగ్రకుల పేదలకు సైతం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలంగాణ నుండి 14 లక్షల మంది వలసలు పోయే వారిని చేనేత గీత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునేవారని ఆయన అన్నారు. ఇప్పుడు వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లతో పాటు అనేక సంక్షేమ పథకాలు వర్తింప చేస్తున్నామని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఉచిత విద్యుత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని అయినా ఏనాడు ఇది వధా ఖర్చుగా భావించలేదన్నారు. భట్టి విక్రమార్క రాహుల్ గాంధీలు తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ధరణిని తొలగిస్తామనడం సిగ్గుచేటు అన్నారు. అనేక సమస్యలకు పరిష్కారాన్ని ఇచ్చిన ధరణిని తొలగిస్తామన్న కాంగ్రెస్ లను ప్రజలే తొలగిస్తారని ఆయన హెచ్చరించారు. కేలై పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా వనపర్తి జిల్లాకు లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేకులు ఎన్ని అడ్డంకులు సష్టించిన తెలంగాణ అభివద్ధిని ఆపబోమన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ప్రజా ఆశీర్వాద సభలో ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ ,నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వలసల పాలమూరు జిల్లా నిరంతరం వలసలతో ఉండేదని ఆనాటి పరిస్థితులలో కొందరు ఉచితంగా ప్రారంభించే అంబలి కేంద్రాలలో ఆడవారు అంబలి తాగుతూ కడుపు నింపుకున్న పరిస్థితి ఉండేదని ఆనాటి పరిస్థితుల నుండి నేడు మనం ఒకరికి ఇచ్చే స్థాయిలో ఉన్నామని గత ఎన్నికలకు ముందు మీ నియోజకవర్గ నాయకుడు అయినటువంటి నిరంజన్ రెడ్డిని మీరు గెలిపించండి మీరు ఊహించినటువంటి మంత్రి పదవిని ఇస్తానని చెప్పిన నేను మంత్రి పదవి ఇచ్చానని ఈ ఎన్నికలలో కూడా మీ నాయకుల్ని గెలిపించుకోండి వచ్చే ఐదేళ్లలో జిల్లాను ఉత్తర ప్రాంతంలో బైపాస్ రోడ్డు ను పరిశ్రమల ఏర్పాటు కొరకు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అన్ని విధాల నా సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ రావుల చంద్రశేఖర్ రెడ్డి మంద జగన్నాథం తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసులు గౌడ్ జడ్పీ చైర్ పర్సన్ లోకనాథ్ రెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు





మోడీ పెట్టిన పొగ కష్టాలకు విముక్తి

- రైతుకు పైసా సాయం చేయనోళ్లు రైతుబంధును అడ్డుకునేందుకు కుట్ర
- ఎన్నికల ప్రచారంలో మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : అక్కడక్కడ కట్టెల పోయి మీద వంట చేస్తున్నారంటే అందుకు కేంద్రంలోని బీజేపీ విధానాలే కారణమని మోడీ పెట్టిన పొగ కష్టాలకు శాశ్వతంగా పరిష్కారం చూపించేందుకే సీఎం కేసీఆర్ జనవరి నుంచి పేదలందరికీ రూ. 400 కే గ్యాస్ సిలిండర్ ను ఇచ్చేందుకు సిద్ధమయ్యారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలకొండలో మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా తిరుపతమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లగా అక్కడ ఆమె కట్టెలపోయి మీద వంట చేస్తూ కనిపించారు. పరిస్థితిని చూసిన మంత్రి మోడీ ధరలు పెంచడం వల్లే మీరు తిరిగి కట్టెలపోయికి మారాల్సిన పరిస్థితి వచ్చిందని త్వరలోనే మీకు ఈ కష్టాలు తీరుతాయని తెలిపారు. అనంతరం పాలకొండ, ఎదిరలో ప్రచారం నిర్వహించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.అమలు కానీ హామీలతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ వంచిస్తోందని... కర్ణాటకలో 4 నెలలు కూడా ముగియకముందే సరైన విద్యుత్ ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కర్ణాటక ప్రజలు తమ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న కరెంటు కష్టాలను అందరి దృష్టికి తెచ్చేందుకు కొడంగల్, గద్వాల్ లో ఆందోళన చేశారని, కొన్ని చోట్ల సబ్ స్టేషన్లలో మొసళ్లను కూడా వదిలి వారి నిరసనను తెలియచేశారన్నారు. తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు పథకం ద్వారా రైతులకు జరుగుతున్న లబ్దిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రతో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నారని... రైతులే వీరికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. కేసీఆర్ భరోసా ద్వారా అమలు చేయనున్న 15 పథకాల పట్ల ప్రజలంతా ఆసక్తిగా గమనిస్తున్నారని జనవరి నుంచి రైతుబంధు రూ. 16వేలు, కొత్త పింఛన్లు రూ. 5016, రూ. 6016 , మహిళా భృతి రూ. 3వేలు, వంటగ్యాస్ రూ. 400, ప్రతి ఇంటికి సన్నబియ్యం వంటి పథకాలన్నీ అమలవుతాయన్నారు. ఎన్నికలకు కేవలం నెల రోజులు మాత్రమే ఉండే ప్రతిపక్షాల నాయకులు నవంబర్ 30 తర్వాత పత్తా లేకుండా పోతారని, వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి ప్రజలకు సూచించారు. ఏ పార్టీలో ఉంటారో తెలియని నాయకులు ఎన్నికల కోసం టూరిస్టుల్లా వస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ -వెల్దండ

రైతుబంధు , దళిత బంధు, బీసీ బంధు తోపాటు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు నిలుపు చేయాలంటూ ఈసి కి కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు చేయడం పట్ల వెళ్ళండి టిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని కాంగ్రెస్ నాయకులు ఈసి కి ఫిర్యాదు చేయడం వల్ల ఎంతోమంది లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఅర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపతి రెడ్డి , ఉప సర్పంచ్ నిరంజన్ , నాయకులు రవి , ప్రసాద్ , వెంకటేష్ , రాము, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవ తెలంగాణ పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందినట్టుగా చూస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర రాష్ట్రంగ నిలపాలని, తెలంగాణ ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో ఉండాలని పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పరుస్తున్నారని అమలు పరుస్తున్నారని వాటికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. గురువారం మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన చింతలపల్లి జగదీశ్వర్ రావు అనుచరుల అయ్యగారి బాలయ్య, సాల్వాది నాగరాజు,గుర్రల బాలయ్య, ఐదవ వార్డు నెంబర్ పరశురాముడు, సాల్వది చంద్రయ్య లు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే యాపట్ల గ్రామానికి చెందిన సత్యనారాయణ గౌడ్ ఉప సర్పంచ్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండల పర్యటనలో భాగంగా వెంకటాపురంలో గురువారం బీజేపీ కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలను వీడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పొందినవారు, మెచ్చిన వారు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బాలప రుచుటకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గద్వాల మండలం పూడూరు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎంపీటీసీ నరేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గద్వాల మండలం మదనపల్లిలో యువత బీఆర్ఎస్‌లో చేరారు. నక్క వెంకటేష్ ఆనంద్ రాజు శివకృష్ణ, సంజు రవికుమార్ సుధాకర్ రాఘవేంద్ర రాముడు వీరేష్ నవీన్ రాకేష్ భరత్ రాముడు రాఘవేంద్రలతో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. గట్టు మండల పరిధిలోని గంగిన్ మాందొడ్డి నుంచి నర్సిములు, కావలి సోకన్న పెద్ద నరసింహులు రంగస్వామి తాయప్ప లక్ష్మన్న తిమ్మప్ప హరిజన గోకారి హరిజన నర్సింలు పెద్దబడేసాబ్ హరిజన పెద్ద నరసింహులు మెకానిక్ పరశురాముడులతో పాటు 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. విఠలాపురం గ్రామం నుంచి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీజేపీ సీనియర్ నాయకుడు ఇస్మాయిల్, మాజీ సర్పంచ్ కర్రెప్ప, హనుమంతు నాయుడు మూల రఫీక్ మాజీ ఎంపిటిసి రాముడు నాయుడు అరుణ్ భాస్కర్ గోపి తిమ్మప్ప మదిరెడ్డి ఎల్లప్ప చంద్రన్న కురువ చిన్న కృష్ణ శీను బెండకాయ శేఖర్, నర్సింహులు, రవి సాకలి కొత్త శీను, చెన్నయ్యలతో పాటు దాదాపు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఇందువాసి గ్రామంలో దుళ్ళయ్య, రాముడు నాగన్న హనుమంతు తిమ్మప్ప నరేష్ నర్సింలు నరేష్ తిమ్మప్ప గట్టు నాగన్న నర్సింహులు, బండమీద నాగరాజు, కె.టి దొడ్డి మండల వెంకటాపురం గ్రామంలో యువత వీరేష్ ఆంజనేయులు గోపి స్వామి అంజి ప్రకాష్ నర్సింలు వెంకట్ రాములు మల్లేష్ రంగస్వామి సుధాకర్ రాజు పాండు ఆటో పాండు ఆంజనేయులు రంగస్వామిలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ నవంబర్ 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్‌ని, తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్ , గట్టు మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాగర్ దొడ్డి వెంకట్ రాములు, పటేల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ పురుషోత్తం రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్ జన్మదినం



రాజాపూర్ : మండలంలోని తన స్వ గ్రామం తిరుమలాపూర్ లో గ్రామవాసులు బ్యాండ్ బాజాలతో పటాకులు కాలుస్తూ ఊరేగింపుతో బయలుదేరి గ్రామవాసులు శాలవాలతో సన్మానించి పూలదండలతో ఆహ్వానించారు. తర్వాత గ్రామ ప్రజలు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడి నుంచి డీజిలతో అనేక కార్లు బైకులతో ర్యాలీగా బయలుదేరి చెన్నవెల్లి,కుచ్చరకల్ గ్రామాలలో బ్యాండు భాజాలతో వెల్కమ్ చెప్పారు. అనంతరం కేక్ కటింగ్ చేసిన ప్రభాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి రాజాపూర్ మండల కేంద్రంనికి బయలుదేరారు. మండలంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ తర్వాత బాణసంచా కాలుస్తూ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేదిక పైకి బయలుదేరి అక్కడ మండల నాయకులు కేక్ కటింగ్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు పీపీఆర్ సైన్యం భారీ ఎత్తున పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ ఉమ్మడి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం చైర్మన్ మహబూబ్నగర్ డిసిఎంఎస్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి హాజరయ్యారు .బాలానగర్ మండల కేంద్రంలో పెద్దాయపల్లి చౌరస్తాలో జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బాలనగర్ ఎంపీపీ కమల , జెడ్పీటీసీ కళ్యాణి, రాజాపూర్ ఎంపీపీ సుశీల, జెడ్పీటీసీ మోహన్ నాయక్ , లక్ష్మణ్ నాయక్, వాల్యానాయక్, దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి , మూతి ఘనపూర్ ప్రతాప్ రెడ్డి పాటు బాలానగర్ రాజాపూర్ మండలాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



బాలానగర్ : జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నియోజకవర్గంలోని బాలానగర్ మండల పరిధిలోన ఏమాజిపూర్ గాంధీ పాలెం .లింగారం .కేతిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి చూసి కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ గెలిపిస్తే మిగిలి పోయిన పనులన్నీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అన్నారు .ఎవరో వస్తారు ఏదో చేస్తారు.. కల్ల బొల్లి మాటలు చెప్తారని వాటిని నమ్మరాదని సూచించారు. రైతులకు 24 గంటల విద్యుత్ గృహాలకు ఇంటింటికీ నల్ల నీరు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి నల్ల నీరు అందిస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని ఆయన అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువు లన్నీ పుష్కలంగా నీటితో కళకళ లాడుతున్నాయన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు పూర్తయితే 1,50,000 ఎకరాలకు నీరు వస్తుందని అన్నారు. రిజర్వాయర్ పనులను చూసి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలను రైతులను కోరారు.

కాంగ్రెస్ పునాథులు కదిలిపోయాయి

- బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఆత్మకూరు : కాంగ్రెస్ పునాదులు కదిలిపోయాయని బీఆర్.ఎస్. అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,మాణిక్ రావు ఠాక్రే తదితర నాయకులు కేంద్ర ఎన్నికల కమిషన్ కు రైతుబంధు, దళిత బంధు ,నిలుపుదల చేయాలని ఫిర్యాదు చేయడం సమంజసం కాదని అన్నారు. దీనిని బట్టి వారికి రైతులపై ఎంత శుద్ధి ఉందో అర్థం అవుతుందని అన్నారు, రేవంత్ రెడ్డి అన్ని తానే చేసినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణలో సంక్షేమ కార్యక్రమాలు ఆపేయాలనీది, ఏది బంద్ చేయాలి అనేది ముఖ్యమంత్రికి తెలుసు నని అన్నారు. ప్రజలు, రైతులే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో రైతు రాజ్యం కెసిఆర్ స్థాపించారు, రైతు సంక్షేమం కోసం73 లక్షల రైతులకు, 85 వేల కోట్ల రూపాయలు రైతులకు సహాయంగా అందినదని పేర్కొన్నారు. చంద్ర రామ్మోహన్ రెడ్డి సతీమణి సుచరిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వినతి పత్రాన్ని తగలబెట్టడం జరిగింది.



ఓటర్లు ఓటుహక్కును .. సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ

నారాయణపేట టౌన్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు తమ ఓటు హక్కు వినియో గించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పోలీసులు, కేంద్ర సా యుధ బలగాలచే ఫ్లగ్ మార్చ్‌ను ఎస్పీ కార్యాలయం నుంచి ప్రారంభించి ఆర్డీవో కార్యాలయం వీర సావర్కర్ చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పళ్ల క్రాస్ రోడ్, బాహార్ పేట్, హనుమాన్ టెంపుల్, మక్కా మసీద్, కిందికేరి శివాజీ నగర్, జమా మజీద్, లాల్ మజీద్, ఎస్ఎస్కే భవన్, మదీనా మజీద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, మూల హనుమాన్ టెంపుల్, ఎస్బిఐ లైన్, సత్యనారాయణ చౌరస్తా, న్యూ బస్టాండ్, సీనియర్ సిటిజన్ పార్క్ నుండి ఎస్పీ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, అసెంబ్లీ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతా వరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్విని యోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని పేర్కొన్నారు. బందోబస్తు మాత్రమే కాకుండా డబ్బు, మద్యం, తదితర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్పోస్టులలో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాల కమాండెంట్ ఉపేందర్ జి, అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రవి బాబు, ఎస్పై లు విజయ్ కుమార్, వసంత, బద్రీ నాథ్, పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యంతో బీఆర్ఎస్ నాయకుడి మృతి

మదనాపురం : మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తెలుగు గుగ్గిళ్ల చంద్రయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ మండల నాయకులతో కలిసి చంద్రయ్య కుటుంబాన్నీ పరామర్శించారు. భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు.వీరి వెంట ఎంపీటీసీ కావలి రాములు,గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి, నాయకులు కరగడ్ల మల్లేష్,బోయిని శ్రీనివాసులు, చింతకాయల శ్రీను, కురుమూర్తి, పరుషరాము ఉన్నారు.

రిటైర్డ్ డీటీకి ఘన నివాళి

మదనాపురం : మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ పల్లెపాగ జయరాములు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం ఆయన గృహం నందు ఏర్పాటు చేసిన జ్ఞాపకార్థ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, పాత్రికేయులు హాజరై చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు.

మధుమేహ రోగులకు డాక్టర్ రెడ్డీస్ ఈ-కామర్స్ వెబ్ సైట్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్: డాక్టర్ రెడ్డీస్ లేబొ రేటరీస్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డీటీసీ) ఈ-కామర్స్ వెబ్సై ట్ను ప్రారంభించింది. మధుమేహ రోగుల కోసం అనుబంధ కంపెనీ స్వాస్ వెల్నెస్ లిమిటెడ్ 'www.celevidawell- ness.com' పేరుతో డీసీ వెబ్ సైట్ ను ప్రారంభించిందని కంపెనీ వెల్లడించింది. టైప్ 2 మధుమేహ రోగులకు వన్- స్టాప్ సొల్యూషన్గా ఇది పని చేస్తుంది. ఈ వెబ్సైట్లో మధుమేహ రోగులకు అవసరమైన సెలివిడా శ్రేణి ఉత్పత్తులతో పాటు థర్డ్ పార్టీకి చెందిన బ్రాండ్లు కూడా లభిస్తాయి. అన్ని విధాల పరీక్షించిన తర్వాతే ఈ వెబ్సైట్లో ఉత్పత్తులను విక్రయించడానికి ఎంపిక చేసినట్లు డాక్టర్ రెడ్డీస్ బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా, ఎమర్జింగ్ మార్కెట్స్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంవీ రమణ తెలిపారు. వెబ్సైట్లో బుక్ చేసుకున్న వారికి ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 18 వేల పిన్ కోడ్ ప్రాంతాల్లో ఉత్ప త్తులను డెలివరీ చేయనున్నట్లు చెప్పారు.

వ్యక్తి దారుణ హత్య

గండీడ్ : వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన మండల పరిధిలోని మన్సూర్ పల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఈరమోళ్ళ గోవిందు 45సం.లు బుధవారం రాత్రి పొలం దగ్గర నిద్రిస్తున్న సమ యం లో గుర్తుతెలియని దుండగులు దాడి చేసి దారుణంగా హత్య చేశారని స్థానికులు తెలిపారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- పాగుంటా వెంకటేశ్వరస్వామి దేవాలయం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం
- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగణ - ధరూర్

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే అభ్యరి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల నియోజకవర్గంలోని కేటీ దొడ్డి మండలంలోని పాగుంట వెంకటాపురం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు లిగద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతికృష్ణమోహన్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల శంకరావాన్ని పూరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మండల ప్రజలు గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కె.టి దొడ్డి మండలంలోని వెంకటా పురం, పాగుంట, ముసల్ దొడ్డి గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించి త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరొసారి తనను ఆశీర్వదించాలని కోరారు. పాగుంటలో కురువలు ఎమ్మెల్యేకి గొర్రె పిల్లను బహుక రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు, ఉద్యమ కారుడు, మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ధి పొందే విధంగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా తెలంగాణలోని పుట్టిన ప్రతి బిడ్డకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ప్రపంచ దేశాలు తెలంగాణ వైపు చూసే విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని చెప్పా రు. రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశపెట్టి వాటిని అమలుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా ,మండల అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



ఊట్కూర్ : బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సింగారం గేట్ సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దంపతులు హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ లక్ష్మీనారాయణ రెడ్డి , ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , పీ ఏ సీ ఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు సుధాకర్ , శివరామరాజు , నాగిరెడ్డి , లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్,ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, అభిమానులు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటీ ప్రచారం



మరికల్ : మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ కే గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. రాజేందర్ రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలో ఒకటవ వార్డు లో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, రాజమూరు కొండారెడ్డి , రామస్వామి, ఎంపీటీసీ సీమ గోపాల్, సుధాకర్ గౌడ్, ఎల్ రాములు, ఎస్ మోహన్ రెడ్డి, గొల్ల రాజేష్, బీఆర్ఎస్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళకు వైద్యం



ఊట్కూర్ : ఉట్కూరు గ్రామ విధులల్లో మానసిక ఇబ్బందులు పడుతూ రోడ్ల మీద తిరుగుతున్నా ఓ గుర్తు తెలియని మహిళకు వైద్యం అందించిన సంఘటన గురువారం నారాయణపేటలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖఅధికారి వేణుగోపాల్ రావు ఆదేశాల మేరకు సిబ్బంది ఉట్కూరు గ్రామానికి చేరుకొని ఆ మహిళను నారాయణపేట జిల్లా ఆసుపత్రి కి తరలించి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేశారు. సహకరించిన వారిలో సంక్షేమ శాఖ సిబ్బంది శ్రావణ్, సుజాత, విద్యారాణి, హరీష్, గ్రామ యువకులు చాకలి రాహుల్, చాపాలి భగవంతు, రవి (పోలీస్) తదితరుల ఉన్నారు.

దుస్తుల అందజేత



గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన యువకులకు వాల్మీకి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం ప్రోగ్రాంలో భాగంగా జాతీయ కాంగ్రెస్ కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల పల్లి రవి నాయుడు యువకులు కోలాటం వేసేందుకు దుస్తులను (డ్రెస్సులు) అందజేశారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించాలని అన్నారు.. ఇలాంటి కళాకారులకు రాబోయే రోజుల్లో తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనోహర్, రఘు రెడ్డి,మహేష్, సురేశ్, భీమేశ్,విశ్వనాథ్, రావన్న అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ధరూర్ : మండలంలోని చిన్నపాడు, చింతరేవుల,వామన్ పల్లి,సొంపురం, పార్చర్ల, రేవులపల్లి, యముల్లోనిపల్లి, గార్లపాడు, జిరబండ గ్రామాల నుంచి దాదాపు 1000 మంది బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముందుగా నోబుల్ స్కూల్ నుంచి బారీ ర్యాలీగా బయలుదేరి సరితమ్మ క్యాంప్ కార్యాలయంకు చేరుకుని కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో చిన్నపాడు బీఆర్ఎస్ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లాల్ స్వామి, మాజీ ఎంపీటీసీ హన్మంతు ,వానపల్లి ఎంపీటీసీ ప్రహ్లాద్ , చింతరేవుల వాల్మీకి యువ నాయకుడు సురేష్, మాజీ ఎంపీటీసీ కుమారుడు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ హన్మంతు, పోస్ట్ వెంకటేష్, నల్లారెడ్డి, కావలి శ్రీనివాస్, గోవింద్, పరుశ, సవారన్న, రేవులపల్లి గ్రామం నుంచి అంబేద్కర్ యూత్ ఈశ్వర్, శివరాజ్, అర్జున్, ప్రకాశ్,బతుకన్న, గార్లపాడు నుంచి వాల్మీకి సంఘం మండల ఉపాధ్యక్షుడు రవి నాయుడు, గోపాల్, నరిసింహులు, సత్యన్న, లింగన్న, సవారన్నలతో పాటు దాదాపు 1000 మంది సరితమ్మ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లా తంతంతంతడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వాల్మీకులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, సంక్షేమ పథకాలు అందలేదని, కాంగ్రెస్ పార్టీ నుంచి నడిగడ్డ ప్రాంతమైన గద్వాల గడ్డపై బీసీ బిడ్డకు ఎమ్మెల్యే టిక్కెట్



ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి సరితమ్మను బారీ మెజారిటీతో గెలుపించుకొని బహుజన జెండా గద్వాల కోట పై ఎగురవేస్తామన్నారు. అలాగే గద్వాల పట్టణం లోని 23వ వార్డ్ కౌన్సిలర్ కబీర్ దాస్ అనిత బిజెపి పార్టీ ఓబిసి అధ్యక్షుడు తెలుగు ముదిరాజ్ మత్స్యకారులు సంఘం జిల్లా అధ్యక్షుడు డీటీడీసీ నరిసింహులు తన అనుచర వర్గంతో కలిసి సరితమ్మ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకున్నారు. వీరి వెంబడి బీజేపీ సెక్రటరీ డబ్బులేటి నరిసింహులు, కబీర్ దాస్ కిట్టు, రంజిత్, శివశంకర్, పరుశ, కేశవ్,రాఘవేంద్ర తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, బండ్ల రాజశేఖరరెడ్డి, నందిన్నె వెంకటేష్, రాఘవేంద్ర, అమరావాయి కృష్ణారెడ్డి, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గంజిపేట్ శంకరన్న,బండ్ల రాజశేఖరరెడ్డి,నల్లారెడ్డి, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, తుమ్మల నరసింహులు,24 వార్డ్ గోపాల్, దినేష్ ఉన్నారు

గట్టు : మండలంలోని బల్గేర గ్రామ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కృష్ణారెడ్డి, మొక్కిరయ్య, సురేష్ నాగన్న, బసప్ప, రాఘవేంద్ర, సుదర్శన్‌లతో పాటు 70 మంది గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 26వ వార్డ్ బీజేపీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల రాజశేఖరరెడ్డి, నరేందర్ రెడ్డి, గట్టు కృష్ణమూర్తి, అమరవాయి కృష్ణారెడ్డి,లత్తిపురం వెంకట్రా మిరెడ్డి, సత్య నారాయణ,శ్రీనివాస్ గౌడ్,బల్గేర బజారన్న పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు.. కమిషన్ అందజేయాలి

- జిల్లా అధ్యక్షులు అయ్యన్న

నవ తెలంగాణ - ఉండవల్లి

రేషన్ దుకాణ డీలర్లకు పంపిణీ చేసిన బియ్యానికి కమిషన్ క్వింటాల్‌కి రూ. 70ల చొప్పున ప్రభుత్వం అందించే కమిషన్‌ను అందించాలని డీలర్ల సంఘం అధ్యక్షులు అయ్యన్న కోరారు. ఇప్పటికీ నాలుగు నెలల నుంచి కమిషన్ అందకపోవడంతో చౌక ధర దుకాణ డీలర్లు కుటుంబ పోషణకు ఇబ్బందులు పాలవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.సకాలానికి కమిషన్ చెల్లించక పోవడంతో పండగపూట పస్తులు ఉండే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీలర్లకు కమీషన్ అందని విషయమై తహసీల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కమిషన్ వచ్చిందని ఎస్ టీ ఓ ఆఫీస్‌కు పంపడం జరిగి ందని త్వరలో వారి ఖాతాలో జమ వుతాయని తెలిపారు. ఆలస్యమైన మాట వాస్తవమని తెలిపారు.

పనుల పరిశీలన



ఊట్కూర్ : 2024 జూన్ నెలలో మొక్కలు నాటడానికి మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని నర్సరీలో జరుగుతున్న పనులను గురువారం ఈసీ శ్రీనివాస్ పరిశీలించారు. మట్టిలో ఎరువులు మసాలా గుళికలు తగిన కొలతలతో వేసి వివిధ రకాల విత్తనాలు విత్తు బ్యాగ్ ఫీలింగ్ చేయడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి పంచాయత్ కార్య దర్శి శివలీల మేట్ అంజి. కూలీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం

క్రిష్ణ : మండలంలోని గుడెబల్లూరు గ్రామ జాతీయ రహదారి 167 టైరోడ్‌లో బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ ను దహనం చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతుబంధు, దళిత బంధును వ్యతిరేకిస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

వైన్ షాప్ నిల్ బెల్ట్ షాపులు ఫుల్

- యదేచ్ఛగా నాటు సారా కల్లు దందా
- అధిక రేట్లకు అమ్మేందుకు భారీగా మద్యం నిలువలా..?
- శుభకార్యాలు ఇతరత్రాకు మద్యం ఇక్కట్లు
- ఎక్సైజ్ అధికారుల నిబంధనలు గాలి



అధిక ధరలకు మద్యం అమ్మ రాదని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన వైన్ షాపులు.. మండలంలో నామమాత్రంగా నిబంధనలు పాటించకుండా నీరు గారుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇటుకల తయారీ వ్యాపారస్తులు ఎలాగో అలా అక్రమంగా మట్టిని డంపు చేసుకుంటారు. ఇసుక దందా చేసేవారు ఇసుకను అనుమానం రాకుండా అక్కడక్కడ ఇసుక నిల్వలు చేసుకుంటారు. అదే కోలో మద్యం వ్యాపారులు కూడా వైన్ షాపులకు వచ్చిన మద్యం సరుకును ఎన్నికల ప్రచారం జోరందుకున్నాక ఆయా రాజకీయ పార్టీల వారికి అధిక ధరలకు బ్లాకులో అమ్మేందుకు మధ్యమును కూడా అక్రమంగా భద్రపరిచి దాచుకుంటున్నారా..? అవును అందుకేనేమో ఈమధ్య వైన్ షాపులలో చూద్దామన్న మందు దొరకడం లేదు అంటూ మద్యం ప్రియులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎమ్మార్పీ ధరలకే మద్యం అంటూ వైన్ షాపులు నడుపుతున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు పోలీసుల ఉదాసీనత మరియు మామూల చేతివాటం కారణంగా సామాన్య మధ్య ప్రియులు నష్టపోతున్నామని తెగ విచారపడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైనం నవ తెలంగాణ కథనం

నవతెలంగాణ -బల్మూరు/ ఉప్పునుంతల

' అధిక ధరలకు మద్యం అమ్మ రాదని ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన వైన్ షాపులు.. మండలంలో నామమాత్రంగా నిబంధనలు పాటించకుండా నీరు గారుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. ఇటుకల తయారీ వ్యాపారస్తులు ఎలాగో అలా అక్రమంగా మట్టిని డంపు చేసుకుంటారు. ఇసుక దందా చేసేవారు ఇసుకను అనుమానం రాకుండా అక్కడక్కడ ఇసుక నిల్వలు చేసుకుంటారు. అదే కోలో మద్యం వ్యాపారులు కూడా వైన్ షాపులకు వచ్చిన మద్యం సరుకును ఎన్నికల ప్రచారం జోరందుకున్నాక ఆయా రాజకీయ పార్టీల వారికి అధిక ధరలకు బ్లాకులో అమ్మేందుకు మధ్యమును కూడా అక్రమంగా భద్రపరిచి దాచుకుంటున్నారా..? అవును అందుకేనేమో ఈమధ్య వైన్ షాపులలో చూద్దామన్న మందు దొరకడం లేదు అంటూ మద్యం ప్రియులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎమ్మార్పీ ధరలకే మద్యం అంటూ వైన్ షాపులు నడుపుతున్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ అధికారులు పోలీసుల ఉదాసీనత మరియు మామూల చేతివాటం కారణంగా సామాన్య మధ్య ప్రియులు నష్టపోతున్నామని తెగ విచారపడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైనం నవ తెలంగాణ కథనంలో..



మండల కేంద్రంలో గత 20 రోజులుగా వైన్ షాపులో మందు దొరకడం లేదని.. వైన్ షాపు ఉండి ఏం లాభం అంటూ మందు ప్రియులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు బాగా అన్ని రకాల గా మందులు తెస్తుంది ఇప్పుడు ఏమయింది అని ఎందుకు బందు చేసింద్రు అంటూ వైన్ షాపు సేల్స్ మెన్లను అడుగుతుండగా మాకేం తెలువదు ఉన్నది ఇదే స్టాకు.. మీ ఇష్టం అంటూ సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు. వైన్ షాపులో మందు ఉండదు కానీ.. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన బెల్ట్ షాపులలో ఫుల్ మందు దొరుకుతుందని..' వైన్ షాపులు నిల్లు బెల్ట్ షాపులు ఫుల్ ' మందు

అంటూ వెటకారంగా మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ పేరుతో చేస్తున్న మందును బ్లాక్ లో వచ్చిన వారికి అమ్ముకుంటూ వైన్ షాప్ లో మందు లేకుండా చేస్తున్నారని ఆయా గ్రామాల నుండి వచ్చిన వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని మారుమూల గ్రామాలతో పాటు మైదాన ప్రాంతాల వారు కూడా నాటుసార లైసెన్స్ లేని కళ్ళు దందా విపరీతంగా కొనసాగిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు రాబోతున్నారు. నాటు సారా తయారు లైసెన్స్ లేని కళ్ళు తయారు ఇప్పుడు అందరూ ఓ వ్యాపారంగా నాటు సారా తయారీ కల్లు తయారు చేస్తున్నారని అంటున్నారు. ఇలాంటి సంఘటనలు ప్రస్తుతం ఎన్నికల వాతావరణం దృష్ట్యానే పెద్ద మొత్తంలో బిజినెస్ చేసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని ఆయా గ్రామాల యువకులు ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మధ్య షాపు నిర్మాణ పట్ల గాని బెల్ట్ షాపు నిర్వహణ పట్ల నాటు సారా లైసెన్స్ లేని కళ్ళు దుకాణాల పట్ల ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

రాబోయే ఎన్నికల ప్రచారం సమయంలో అధిక ధరలకు మద్యం అమ్ముకునేందుకే మరియు నాటసారాలు తయారుచేసి విక్రయించేందుకు అదేవిధంగా కళ్ళును కూడా తయారు చేస్తూ లాభాలు గడించేందుకే వ్యాపారస్తులు ప్రయత్నిస్తున్నట్లు మండల ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులు పోలీసులు నిఘా పెట్టి ఇలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇటీవల పితృ అమావాస్య దసరా పండుగల సందర్భంగా బంధుమిత్రులు అధిక సంఖ్యలో గ్రామాలకు వచ్చారని అలాంటి సమయంలో మరియు ఎలాంటివి దొరకకుండా కొరత సృష్టించారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుత ఎన్నికల ప్రచారం దృష్ట్యా మద్యం నాటసార కల్లు ఏరులై పారేలా ఉందంటూ అందుకే ముందు జాగ్రత్తగా డంపు చేస్తూ ఒకచోట దాచిపెడుతున్నారని అలాంటి వారిని గుర్తించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామ పరిధిలో హైదరాబాద్ - శ్రీశైలం హైవే పై ఉన్న సుప్రీం వైన్స్ మద్యం అమ్మకాలకు ప్రియులకు వినియోగదారులకు తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎక్సైజ్ అధికారుల నిబంధనల ప్రకారం వైన్స్ యజమాన్యం పాటించవలసిన నియమ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి ఉన్న ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణ ఏమాత్రం లేనట్టుగా తెలుస్తోంది. ఎన్నికల కమిషనర్ ఎన్నికల కోడ్ ఉన్నందువలన ఎక్సైజ్, పోలీసు యంత్రాంగానికి సమావేశాన్ని నిర్వహించి పరిమితిని మించి మద్యం అమ్మకాలు అరికట్టి చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఆదేశాలు జారీ చేసిన ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు.

ఒకరికి చొప్పున ఆరు బాటిళ్లు ఇవ్వవలసి ఉండగా ఒక వ్యక్తికి ఐదు నిమిషాల వ్యవధిలో ఐదు కాటన్ లలో కాటన్ లలో 36 బాటిల్లు వైన్స్ యజమాన్యం విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు వైన్స్ యజమాన్యం దగ్గర కుమ్మక్కై వ్యవహరిస్తున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైన్స్ షాపుకు ఒక పార్మేట్ రూమ్ ఏర్పాటుచేసి నిబంధనల ప్రకారం పర్మిట్ రూములలో మద్యం సేవించవలసి ఉండగా పర్మిట్ రూమ్ యజమాన్యం వారం రోజులుగా తెరుచుకోకుండా మూతపడినట్టు తెలుస్తోంది.



ఎట్టి పరిస్థితులలో అమ్మ వద్దని ముందే చెప్పాం

వైన్స్ యజమానికి ముందే ఆదేశాలు జారీ చేశాం. ఒక వ్యక్తికి వ్యక్తిగతంగా ఆరు బాటిల్లే పర్మిషన్ ఉంది. మద్యం బెల్టు షాపులకు అమ్మొద్దు వైన్ షాపులో ఉల్లంఘనకు పాల్పడితే వైన్స్ యజమానిపై తనకీలు చేసి కేసు నమోదు చేస్తాం, పర్మిట్ రూమ్ మూసినట్లయితే తెరిపించే విధంగా చర్యలు తీసుకుంటాం, మేము అక్కడికి వెళ్లి పరిశీలిస్తాం,

- ఎక్సైజ్ శాఖ సీఐ, బారిగెల జనార్ధన్

కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం పనిచేస్తా : సుంకిరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం కోసం కృషి చేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త, నాయకుడు కలిసికట్టుగా పనిచేసే కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగు నీరు అందించడమే కాకుండా విద్య వైద్య రంగాలలో పురోగతి సాధించేందుకు కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి కృషి చేస్తానని ఆయన అన్నారు.. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తదితరులున్నారు.

రెయిన్ బో రంగోత్సవం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని రెయిన్ బో హైస్కూల్లో రెయిన్ బో రంగోత్సవం 2023, నవంబర్ 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు. గురువారం ప్రచార పోస్టర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ ఈ మంచి కార్యక్రమం విద్యార్థులలో దాగి ఉన్న సృజ నాత్మ కతను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ పేర్లను ఉచితంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను విజేతలుగా వారికి విభాగాల వారీగా ప్రథమ రూ 5000, ద్వితీయ రూ 3000, తృతీయ రూ 2000 వేల బహుమతులు అందిస్తామన్నారు. విద్యార్థు లందరూ నవంబర్ 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు తమ పేర్లను 7659099444, 9985856710 ఫోన్ నంబర్లకు వాట్స్అప్ ద్వారా నమోదు చేసుకో వాలని తెలిపారు.



జూనియర్ విభాగంలో 4,5,6 తరగతుల విద్యార్థులు,, సీనియర్ విభాగంలో 7 8 9 తరగతుల విద్యార్థులు పాల్గొనాలని, అందరూ వారి పాఠశాల గుర్తింపు కార్డులతో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు. ఈ ఇలాంటి సువర్ణ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి అనసూయ, బాలు యాదవ్, శంభు ప్రసాద్, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్, మల్లికార్జున్, రెయిన్బో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ : ఎమ్మెల్యే

నవ తెలంగాణా - అచంపేట్ రూరల్

రైతు సంక్షేమమే ధ్యేయంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణా రాష్ట్రంలో రైతుబంధు, రైతుభీమా పథకాలతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ముందుకు వెళ్లుతుంటే ప్రతిపక్ష కాంగ్రేసు పార్టీ మాజీ పీసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి మరియు ప్రస్తుత పీసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌ను రాజక ీయంగా ఎదుర్కోలేక మోసపూరితమైన ఆరో పణలతో ప్రజలను త్రప్పుద్రోవ పట ్టించడాన్ని తెలంగాణా ప్రజానీకం గమని స్తున్నారని, రేపటి ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్దిచెప్పి రాజకీయ ంగా వారిని బొంద పెడుతారని హెచ్చ రించారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలోని ముఖ్య మంత్రి ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపటి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే తమ ఉనికే లేకుండా పోతుందనే కుట్రపూరిత దోరణిలో ప్రజ లను మోసగించే అమలుకాని ప్రకటనలతో మభ్య పెట్టడమే కాకుండా రైతు సంక్షేమ పథకాల్కెన రైతుబంధును ఆపాలని కాంగ్రెసు పార్టీ మాజీ అధ్యక్షులైన ఉత్తమ్‌కుమార్ రెడ్డిఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఇలాంటి విద్వేషపూరిత ఆలోచనలు కలిగిన కాంగ్రేసు పార్టీని ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఆ పార్టీని బొందపెడుతారని హెచ్చరించారు. రైతును రాజు చేయాలనే గొప్ప ఆలోచనతో బిఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబందు, రైతు భీమా పథకాలపై దేశవ్యాప్తంగా చర్చకు తెరదీసి ఆదరిస్తున్న సమయంలో కాంగ్రేసు పార్టీ చేస్తున్న నిరాధార ఆరోపణలను ప్రజలు అర్థము చేసుకోవాలని కోరుతున్నాను అని అన్నారు. రైతుకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అవసరం లేదు 3 గంటలు ఉచిత విద్యుత్తు చాలని రైతు సంక్షేమంపై కక్ష్య గట్టిన కాంగ్రేసు పార్టీ రైతు వ్యతిరేక వైఖరిని, దేశవ్యాప్తంగా తిరస్కరణకు గురైన కాంగ్రేసు పార్టీ నేడు బిఆర్ఎస్ గెలిచి కేంద్రంలో కీలకపాత్ర పోసిస్తే తమ ఉనికికే ప్రమాదమేర్పడుతుందని గుర్తించి ప్రజలు గమనించాలని ఆయన కోరారు. రాజకీయ శూన్యత నెలకొన్న తరు ణంలో జాతీయ నాయకునికి ఉండాల్సిన లక్షణా లు కేసీఆర్ ఒక్కరికే వున్నాయని సాక్షాత్తు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ మనవడు ప్రకాశ్ అంబేడ్కర్ హైదరాబాద్ కేంద్రంగా మహనీయుడు అంబేడ్కర్ గారి 125 అడుగుల విగ్రహ విష్కం ణలో చెప్పడాన్ని గుర్తు చేశారు. గురువారం అచ్చంపేటలో దాదాపు లక్షమందితో జరుగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభతో కాంగ్రేసు పార్టీ చిరునామా గల్లంత్కెతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న, జిల్లా రైతు బందు అధ్యక్షులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కే. తులసీరాం నాయక్, మాజీ ఎంపీపి పర్వతాలు ముదిరాజ్, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పులిజాల రమేష్, ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ముక్తాల వెంకటేష్, నాయకులు అమీనోద్దీన్, రాజేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.











'ఎమ్మెల్యే చేతగానితనం వల్లే నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడింది '

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగానితనం వల్లే కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం జరిగిన భారీ ర్యాలీలో సిడబ్ల్యుసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ నాయ కులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తదితర ముఖ్య నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సేవలు చేయలేదని కేవలం పైరవీలు మాత్రమే చేశారని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి ఆయన ఏనాడు పట్టించుకోలేదని మండిపడ్డారు. జిల్లాలో అనేక నియోజకవర్గాలలో ఇప్పటికే వంద పడకల ఆసుపత్రుల నిర్మాణం పూర్తి అయితే ఇక్కడ ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకు ఇప్పుడు శంకుస్థాపన చేశారని ఆయన అన్నారు. విద్యాసంస్థలను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో ఆయన పూర్తిగా విఫలం చెందారని అన్నారు. కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన అధికార పార్టీతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



బుక్క లేక ప్రజలు ఏడుస్తుంటే మీకు కిక్కు కావలా.!!

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో గురు వారం విలేకరుల సమావేశంలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ బల పరిచిన బహుజన్ ముక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం విజయ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే,, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి తనకు కిక్కును ఇచ్చే పోటీదారులే లేరని చెప్పడంలోనే అతని ఓటమి భయంతోనే బియంపి పార్టీకి ప్రజలలో వస్తున్న స్పందనకు భయపడే ఓటమి భయంతో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ రాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిన నాగం జనార్దన్ రెడ్డి పేరును ప్రస్తావిస్తున్నారని మీకు ఎంత కిక్కు కావాలో వంద రెట్ల కిక్కు మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పోలింగ్ తర్వాత మీ లెక్క ఏమిటో తేల్చుతా మని మీకు దమ్ముంటే నాపై గెలిచి చూడాలని సవాల్ విసిరాడు.

10 సంవత్సరాల పాలనలో ప్రజలకు అభివృద్ధి చేసింది శూన్యం అని విమర్శించారు.ప్రజలకు బుక్క లేక ఏడుస్తుంటే మీరు కిక్కు కోసం ఆరాట పడుతున్నారని మీకు కిక్కు కావాలంటే నాగం జనార్దన్ రెడ్డి గారు మీరు గోవాకో మరె క్కడైనా వెళ్లి కిక్కు సంగతి తేల్చుకోండని ఎద్దేవా చేశారు.ప్రజలు ప్రాథమిక అవస రాలైన సరైన కూడు గూడు గుడ్డ లేని పరిస్థితుల్లో ఉన్నారని అందుకే 90 శాతం ఉన్న బహుజనులు ఏకమై బహుజన రాజ్యా న్ని సాధించుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంపి అసెంబ్లీ ఇంచార్జ్ నరిగె నరేందర్ బియంపి జిల్లా నాయకులు ఆదిరాల వెంకటయ్య,కల్మూరి శేఖర్ భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు కళ్ళెం నరేష్ పాల్గొన్నారు.

'నాగర్ కర్నూల్ లో హస్తం గెలుపు ఖాయం '

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాష్ట్రంలో మన నాగర్కర్నూల్ లో హస్తం గెలుపు ఖాయమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. ప్రజా చైతన్య యాత్ర గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలో చంద్రయన్ పల్లి తండా మసీద్ కుంట తాండ లో కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్లా రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. తండాలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మన కష్టాలు తీరుతాయని అన్నారు. అనంతరం చంద్రయన్ పల్లి యువకులు మహిళలు 30 మంది మసీదు కుంట తాండకు చెందిన నాయకులు మహిళలు 10 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వెంకటరామరెడ్డి నాయకులు దానం బాలరాజ్ హర్షవర్ధన్ రెడ్డి దామోదర్ రెడ్డి అశోక్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

' ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు లే- అవుట్ ప్రతిపాదనలు ఇవ్వాలి '



మహబూబ్ నగర్ : శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు లేఅవుట్ తో సహా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మహబూబ్ నగర్ సమీపంలోని ధర్మాపూర్ వద్ద ఉన్న జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మహబూబ్ నగర్, జడ్చర్ల దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కై ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు చేపట్టే హాళ్లు, అదేవిధంగా ఈ వి ఎం లు భద్ర పరిచే స్ట్రాంగ్ రూముల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న హాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు విధులకు నియమించబడిన అధికారులు,సిబ్బంది కౌంటింగ్ కేంద్రాలకు వచ్చేందుకు విడి విడి గా దారులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అభ్యర్థులు, వారి ఏజెంట్లు వచ్చేందుకు ప్రత్యేక దారులు ఏర్పాటు ఉండాలని, వీటితోపాటు మీడియా ప్రతినిధులు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను కవర్ చేసేందుకై ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని లే- అవుట్ ను రూపొందించి లే -ఆవుట్ తో సహా ప్రతిపాదనలు సమర్పించాల్సిందిగా ఆయన చెప్పారు. మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఒకే చోట నిర్వహిస్తున్నందున ఒక నియోజకవర్గానికి సంబంధించిన వారు ఇంకో నియోజకవర్గంలో కలవకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు, ప్రత్యేకదారులు, వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ ఆదనపు కలెక్టర్ ,జడ్చర్ల రిటర్నింగ్ అధికారి ఎస్. మోహనరావు, మహబూబ్నగర్ రిటర్నింగ్ అధికారి,ఆర్ డి ఓ అనిల్ కుమార్ ,దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఇతర జిల్లా అధికారులు, సంబంధిత నియోజకవర్గ కేంద్రాల తహసిల్దారులు, తదితరులు ఉన్నారు

.11500 కురువ యాదవులను మోసం చేసిన కేసీఆర్

డిడి ల పేరుతో డబ్బు తీసుకొని రసీదు ఇచ్చిన అధికారులు

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం కురువ యాదవులకు గొర్రెల పంపిణీ పథకం పేరుతో 11500 మందితో డబ్బులు కట్టించుకుని కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆరోపించారు.గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అన్ని కులాల వారికి బందుల పేరుతో ఉచితంగా డబ్బులు ఇచ్చి కురవ యాదవులను మాత్రం ప్రతి వ్యక్తితో 43700 దీని పేరుతో తీసుకొని రసీదులు చేతిలో పెట్టిందని ఆరోపించారు. 50 కోట్ల 25 లక్షల కు పైగా కురువ యాదవులు గొర్రెల కోసం జిల్లా కలెక్టర్ పేరుతో యాక్సిస్ బ్యాంకులో డిపాజిట్ చేశారని వారు గుర్తు చేశారు. ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా గొర్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కురువయాదవులు వెళ్లి అధికారులను అడుగుతుంటే ఎన్నికల కోడ్ పేరుతో తప్పించుకుంటున్నారని ఆరోపించారు. కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడానికి ఎందుకు ఈ ప్రభుత్వానికి ఈ అధికారులకు అడ్డొస్తుందని వారు ప్రశ్నించారు. జీడీలని చెప్పి రసీదులు ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. కురువ యాదవులందరూ భయాందోళనలో ఉన్నారని స్థానిక మంత్రి శ్రీనివాస్ గౌడ్ జిల్లా కలెక్టర్ తక్షణమే వారికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాముల యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

కారెక్కుతున్న బీజేపీ,కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-గండీడ్

దేశాయిపల్లి ఎక్స్ రోడ్ పల్లవి కాలేజీ ఆడిటోరియంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ముఖ్య కార్యకర్తలకు గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ఇంటింటికి వివరించాలని,ప్రతి వంద మందికి ఒక కార్యకర్త ఉండి,అమలు చేస్తున్న పథకాలను వివరించాలని సూచించారు.ఉమ్మడి గండీడ్ మండల దేశాయిపల్లి,చౌదర్పల్లి,షేక్ పల్లి,గ్రామాల నుండి బిజెపి,కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరారు.పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో ఎంపీపీ మాధవి రాజకుమార్ రెడ్డి,జడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, లక్ష్మీనారాయణ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యా నాయక్,బిక్షపతి, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

కోడేరు : మండల కేంద్రంలో గురువారం ధూరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి ఇంటి దగ్గర ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ కార్యదర్శి కేతూరి వెంకటేష్ మరియు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సమావేశంలో ఖానాపురం, గుట్ట,వడ్డేవాడ మరియు కోడేరులో ఎస్సీ కాలనీ మరియు బీసీ కాలనీ లకు చెందిన దాదాపు 150 మంది యువకులు రైతులు గ్రామ పెద్దలను మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అదేవిధంగ్గా రైతులకు రుణమాఫీ కూడా సరిగ్గా చేయలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, మిద్దె నాగేష్, రామకృష్ణ, రాజు, శరత్, సురేష్, చామంతి రాజు, సాయిరాం రెడ్డి కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం..!

నవ తెలంగాణ -కల్వకుర్తి



ఎన్నికల సమయంలో రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు రైతుల మీద ఎలాంటి ప్రేమ లేదని ఆయన మండిపడ్డారు. రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కోరడం సరైనది కాదని, రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. రైతు బంధు పథకాన్ని అడ్డుకునే కాంగ్రెస్ నాయకులకు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, వైస్ చైర్మన్ షాహిద్ లు పాల్గొన్నారు.

c m y k

కాంగ్రెస్ పార్టీని బొంద పెడుదాం

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ- కందనూలు

కాంగ్రెస్ పార్టీని బొంద పెడుదామని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ మండలంలోని పుల్జల గ్రామంలోనీ శివాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి తన ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మల్కా పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గత 10 ఏళ్లుగా అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ మళ్ళీ అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్ర మాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని అని కోరారు.రైతులకు, రైతు బంధు, రుణ మాఫీ,24గంటల కరెంట్, రైతు భీమ,సరైన సమయంలో ఎరువులు, సాగు నీళ్ళు అందజేస్తున్న సీఎం కెసీఆర్ గారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అందరూ అండగా వుండాలి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల రూపురేఖలు మారినవి, ఒకప్పుడు గ్రామాల్లో కరెంట్ వుండేది కాదు, తగాడానికే నీళ్ళు వుండేవి కాదు, పశువులకు గడ్డి కూడా దొరకపోయేది,కానీ ఎప్పుడూ ఎక్కడా ఏ గ్రామంలో చూసిన పచ్చని పంట పొలాలతో, నిండుగా ఉన్న చెరువులలో కళకళలాడుతున్నాయి నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత గ్రామాల్లో పెద్దఎత్తున సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగింది కాంగ్రెస్ పాలనలో రోడ్లు లేక బజార్లలో వరి నాట్లు వేసి నిరసన తెలిపే వారు,కానీ ఈరోజు గ్రామాల్లో ఎక్కడ చూసినా సీసీ రోడ్లు వెయ్యడం జరిగింది అన్నారు, కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే మళ్ళీ మనకు కష్టాలు వస్తాయి కాంగ్రెస్ పార్టీలో 30 మంది ముఖ్యమంత్రి అభ్యర్థులు వున్నారు ,అదే బిఆర్ఎస్ పార్టీలో అయితే ఒకే ఒక్కడు సీఎం కెసీఆర్ గారు మూడు గంటల కరెంట్ ఇస్తా అన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారు లేక 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్న పార్టీ కి ఓటు వేస్తారా నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంటే 200 పించాన్ ఇచ్చే వాళ్ళు రేపు 4000 వెలు ఇస్తారట,ముందు వారు ఇప్పుడు అధికారంలో వున్న రాష్ట్రాల్లో 4000 వెలు పింఛన్ అమలు చేసి తెలంగాణ ప్రజలకు చుపియలి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే కారు చీకట్లు కమ్ముకుం టాయన్నారు.

వాహనాల ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ- కందనూలు

తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల నేపత్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్టులు , (01) ఇంటర్ స్టేట్ చెక్పోస్ట్ (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద వచ్చే ప్రతి వాహనాలను 24ఐ7 ముమ్మర తనిఖీ చేయడం జరుగుతుంది, దీనిలో బాగంగా నాగర్ కుర్నూల్ జిల్లాలో చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీలో నిన్న ఉదయం 6 గంటల నుండి ఈరోజు ఉదయం 6 గంటల వరకు అనగా 24 గంటలలో , 02 క్యాష్ సీజ్ కేసులు చేసి 1,76,000/- క్యాష్ నీ సీజ్ చేయడం జరిగింది ఇప్పటివరకు 1,55,38,710 అమౌంట్ సీజ్ , 06 లిక్కర్ కేసులు చేసి 66.80 లిటర్స్ మద్యంని సీజ్ చేశారు. అందులో 28 లీటర్ సార , 38.08 లీటర్ల బీర్లు సీజ్ చేయడం జరిగినది సీజ్ అయినలిక్కర్ అమౌంట్ అందజ 22,280/- , ఇప్పటివరకు 2806 లీటర్ సీజ్ , సీజ్ అయిన లిక్కర్ అమౌంట్ 15 ,39,401 అలాగే 10 కేసులు చేసి 21 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగినవని, ఇప్పటివరకు 174 బైండ్ ఓవర్ కేసులు చేసి 368 మందిని బైండ్ ఓవర్ చేశామన్నారు. 03 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ తెలిపారు.

లింగారెడ్డి పల్లి ప్రీమియర్ లీగ్ విజేత గోల్డెన్ ఈగల్ టీం..

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ అలీ అధ్వర్యంలో నిర్వహించిన ఎల్ పి ఎల్ సీజన్ 1 క్రికెట్ పోటీలలో గోల్డెన్ ఈగల్ టీం ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించింది. అలాగే స్కై వారియర్స్ టీం 2 వ బహుమతి సాధించింది.పోటీలలో గెలుపొందిన మొదటి విజేత గోల్డెన్ ఈగల్ టీం కు సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ సమకూర్చిన రూ.16116 లు , రెండవ విజేత స్కై వారియర్స్ టీం రూ. 11116 ల నగదు బహుమతి తోపాటు , షిల్డ్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్ , జియగుడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్ , ఉప సర్పంచ్ అలీలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు యాదవ్, శివ , పవన్ కుమార్ , శేఖర్, సంతోష్ , శ్రీధర్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై రెండో విడత శిక్షణ తరగతులు

కందనూలు :ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ యంత్రాల విషయంలో ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండాలని శిక్షణ నోడల్ అధికారి డిఆర్‌డిఓ నర్సింగ్ రావు సూచించారు. గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై రెండోవ విడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ మెషిన్ లో వివిధ అంశాలపై ఈవీఎంల ట్రైనర్ రాఘవేందర్ వివరించారు.ప్రస్తుతస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ సజావుగా నిర్వహించేలా ఈవీఎం, వీవీ ఫ్యాట్ ల నిర్వహణపై అవగాహన కలిగించడంతో పాటు అనుసరించాల్సిన విధానాలు, పోలింగ్ అనంతరం చెక్ లిస్ట్ ప్రకారం అందజేయాల్సిన వివిధ పత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. సిబ్బందికి 32 ట్రైనింగ్ ఈవీఎంలతో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు కృష్ణ చంద్రశేఖర రావు రాజశేఖర్ రావు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

ప్రధాన రాజకీయ పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలి

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు బీసీల పైన ప్రధాన పార్టీలు అవలంబి స్తున్నటువంటి విధానాల పైన సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ. ప్రధాన రాజకీయ పార్టీలు బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించి బీసీల జనాభా దామాషా ప్రకారం 60 శాతం టికెట్లు కేటాయించి పార్టీల చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని ప్రధాన రాజ కీయ పార్టీలను డిమాండ్ చేశారు. లేకుంటే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కేంద్ర ంలో బీజేపీ ప్రభుత్వం బీసీ కులగణన చేసి పార్లమెంటులో బీసీలకు బీసీ బిల్లు పెట్టి బిల్లును ఆమోదింపజేసి బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీల ఓట్లు అడగాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిన మాత్రాన శాశ్వత పరిష్కారం లభించదన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లతోటే శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా రాహుల్ గాంధీ ప్రకటించినటువంటి ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేసి బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశంలో ఉండే అన్ని కులాల వారికి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ గారు చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న బీసీ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ ప్రతి నియోజకవర్గంలో వందమందిని పోటీ లో నిలిపే విధంగా కార్యాచరణ రూపొంది స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్. జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు యువసేన అధ్యక్షులు నేష లక్ష్మయ్య ఉపాధ్యక్షులు తిరుపతయ్య సుధాకర్ గౌడ్ కొత్త శ్రీనివాసులు నిరంజన్ యాదవ్ పబ్బతి శ్రీనివాసులు పాల్గొన్నారు

తిమ్మినోనిపల్లీ గౌడ సంఘం ఎన్నిక

నవతెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని తిమ్మినొనిపల్లీ గ్రామ గౌడ్ సంఘం కమిటి నీ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ అధ్వర్యంలో తిమ్మినోనిపల్లి గ్రామ కమిటి అధ్యక్షులు రౌతు శేఖర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రౌతు రవి గౌడ్ , ఉపాధ్యక్షులు సొంటి కృష్ణా గౌడ్ , కార్యనిర్వహక కార్యదర్శి రౌతు శివరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రౌతు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సొంటి వెంకటేష్ గౌడ్, సలహాదారులు కొమ్మగొని రామస్వామి గౌడ్, రౌతు కృష్ణాగౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో , తాలుకా గౌడ సంఘం ఉప్ప అధ్యక్షుడు మట్ట మదన్ గౌడ్ , తాలుకా గౌడ సంఘం యూత్ ఉపాధ్యక్షుడు మట్ట విష్ణు గౌడ్ , రౌత్ కృష్ణ గౌడ్ తదితరులు ఉన్నారు.

రైతులు బాగుపడుతుంటే జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్

తిమ్మాజిపేట : మరొకసారి రైతుల పట్ల కాంగ్రెస్ తమ వక్రబుద్ధిని చూపించిందని రైతులు బాగుపడుతుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తున్న రైతుబంధుని నిలిపివేయాలంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఎలక్షన్ కమిషన్‌ని ఆశ్రయించారు. దీంతో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ మాట్లాడుతూ రైతుల పట్ల తన వక్రబుద్ధిని కాంగ్రెస్ బహిర్గతం అయిందని అన్నారు. రైతు బంధు పథకంపై విషం కక్కారని రైతులకు పెట్టుబడి సాయం అందకుండా కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెడదామన్నారు. రైతు ప్రయోజనాలను కాపాడుకుందామని 24 గంటలు కరెంటు ఇచ్చి పెట్టుబడి సాయం అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఈసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి రైతుబంధు అధ్యక్షులు వెంకటస్వామి కో ఆప్షన్ రజాక్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ నాయకులు స్వామి జైపాల్ రెడ్డి హుసేని నాగేందర్ గౌడ్ వెంకటేష్ ప్రశాంత్ దానం జగన్ రాజ్ శివ గోపాల్ వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవండి..

- కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి

వెల్దండ : తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం అయినా తెలంగాణ రాష్టఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలనీ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. గురువారం వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామానికి చెందిన 100 మంది కార్యకర్తలు మండల నాయకులు సంజీవ్ యాదవ్, గ్రామ నాయకులు గున్నెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన కసిరెడ్డి నారాయణ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కసి రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వలన తెలంగాణ రాష్ట్రం రాలేదని తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ అని ఆయన పేర్కొన్నారు. ఓట్ల కోసం కేసీఆర్ బీసీ బంధు , దళిత బంధు అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఇది ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. మోసపూరిత మాటలను ఇక ప్రజలు నమ్మరని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో , దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీఎనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీకి ఇంద్రారెడ్డి షాక్

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి కుమారుడు ఇంద్రారెడ్డిని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అతనితోపాటు పదిమందికి కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లు రవి మాజీ పార్లమెంట్ సభ్యులు టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కుచ్చుకుళ్ల దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ టిపిసిసి మెంబర్ కొలన్ వలబ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు

కొత్రలో దుర్గామాత లడ్డు రూ. 1. 50 లక్షలు..

వెల్దండ: వెల్దండ మండల పరిధిలోని కొత్ర గ్రామంలో దుర్గామాత నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గా మాత నిమర్జనం సందర్భంగా బుధవారం రాత్రి దుర్గామాత లడ్డు వేలంపాట నిర్వహించారు. వేలం పాట లి కొత్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు , సింగిల్ విండో డైరెక్టర్ పుణ్యమూర్తి జంగయ్య యాదవ్ లడ్డూను వేలం పాట లో రూ. 1.50 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలోని దుర్గామాత భక్త బృందం కృష్ణమూర్తి లడ్డు దకించుకున్న జంగయ్యకు దుర్గామాత ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటూ దుర్గ మాత భక్తి బృందం సభ్యులు శలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోని కొత్ర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని అలాగే వెన్న చర్ల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామాలలో దుర్గాదేవి విగ్ర హాలను స్థాపించి తొమ్మిది రోజులు పూజ అందుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. బతుకమ్మలను రంగురంగుల పూలతో తయారుచేసిన మహిళలకు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తర్వాత సర్పంచ్ రాధ బాలస్వామిలు మహిళలకు మొదటి బహుమతి జి. మహేశ్వరీకి 5000, రెండవ బహుమతి వల్లి వెంకటేశ్వ రికి ల్గివెంకటేశ్వరి 4000, మూడో బహుమతి నాగేంద్ర రేణుక 3000, చికిరాల శ్రావణి 2000, ఐదవ బహుమతి మారేడు పార్వతి 1000 రూపాయలను అందజేశారు.అనంతరం గ్రామస్తులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌ను ఇతరులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, వెన్న చర్ల గ్రామ ఉప సర్పంచ్ బిరం భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జి పర్వతాలు, మర్రికల్ ఉప సర్పంచ్ బొల్లె జగన్ గారు,గ్రామ పెద్దలు, యువతీ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

29న ఏఐవైఎఫ్ రెండో రాష్ట్రమహాసభలు

నవతెలంగాణ- తెలకపల్లి

ఈనెల 29, 30 తేదీలలో హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో నిర్వహించే ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐవై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేశ మోని ఆంజనేయులు అన్నారు గురువారం మండల కేంద్రానికి చేరుకున్న వారు రెండో మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, మహేష్ ,విష్ణు కుర్మయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్ బూత్ కమిటీల ఎన్నిక



ఆత్మకూరు : మండలంలోని ఆరేపల్లి, రేచింతల గ్రామాలలో గురువారం ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది . ఆరేపల్లి, వీరరాఘ వపురం , రేచింతల, గ్రామాల ఇన్చార్జి ఎంపీపీ బంగారు శ్రీనివాసులు , రేచింతల సింగిల్ విండో చైర్మన్ వీ.లక్ష్మీకాంత్ రెడ్డి వారిచే బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని, అందుకు అందరం కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌక్ వద్ద గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘంకు కాంగ్రెస్ పార్టీ రైతుబంధు, దళిత బంధు, నిలిపివేయాలని లేఖ రాసినందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు, ప్లే కార్డ్సను ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ మున్సిపల్ కౌన్సిలర్లు చేన్నయ్య ,రామకృష్ణ ,టిఆర్ఎస్ నాయకులు గడ్డమీద శ్రీనివాసులు ,ఆంజనేయులు, భీమన్న ,లక్ష్మి కాంత్ రెడ్డి, తుకారం నాయక్, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కొల్లాపూర్‌లో..

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

వీపనగండ్ల : కొల్లాపూర్‌లో కాంగ్రెస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు సంఘం అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య, పానగల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు బాల్ రెడ్డి మండల నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రియతమ నేత ప్రియాంక గాంధీ ప్రజాభేరి సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభ విజయవంతం చేయడానికి కొల్లాపూర్‌లో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని సర్పంచులు ,ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

రేవల్లి : మండలం గౌరీదేవి పల్లి గ్రామానికి చెందిన యాతం చెన్నయ్య సతీమణి యాతం చెన్నమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతూ చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చేరింది. ఆర్థిక పరిస్థితి బాగాలేక హాస్పిటల్ ఖర్చులకు " సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడంతో " వారికి చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ (లక్ష 50 వేలు) మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు మంత్రి నిరంజన్ రెడ్డి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. మంజూ రుకు కృషి చేసిన మంత్రి నిరంజన్ రెడ్డికి యాతం చెన్నమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శశిధర్ రెడ్డి, తెప్ప తిరుపతయ్య (సతీమణి గ్రామ సర్పంచ్ పార్వతమ్మ) సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కె కృష్ణ, వై మహేశ్వరం, గ్రామ ప్రెసిడెంట్ కె రామకృష్ణ, కార్యకర్తలు కె బంగారాజు, కె శ్రీనివాసులు, వై నాగరాజు, కె సతీష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

- ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజూల



మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో తండాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. గురువారం మదనాపురం మండలంలోని రామన్ పాడ్, నెల్విడి, నర్సింగపురం, కొన్నూర్, దుప్పల్లి గ్రామాలలోని తండాలలో ఆల మంజుల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా ఎక్కువున్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజన వాసుల అభివృద్ధిని నడిపిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. గత ప్రభుత్వాల నాయకులు ఏనాడు తండాలను సందర్శించలేదని వాపోయారు. బీఆర్ఎస్ పాలనలో రోడ్లు వేసుకొని, మిషన్ భగీరథ, ప్రజలకు పథకాలు, అభివృద్ధిని చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల మధ్యల ఉంటూ నిరంతరం సంక్షేమానికి కృషి చేసిన ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అందరి అభిమాన నాయకుడుగా మెలిగి తండాల పూర్తి అభివృద్ధికి శ్రీకారం చుడతారని వెల్లడించారు. అనంతరం పార్టీ మేనిఫెస్టో పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొన్నూర్ జయంతమ్మ, ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ రెడ్డి, సర్పంచులు కురుమూర్తి, కోట్ల రాములమ్మ, జగన్, శివశంకర్, శ్రావణి, శారద,ఎంపీటీసీ కురుమన్న, సరస్వతీ, మండల అధ్యక్షురాలు జక్కుల అనురాధ, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మ్యానిఫెస్టోను ప్రకటించాలి

- సీఐటీయూ మండల కమిటీ నాయకులు



ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రంలోని జి.ఎస్. భవనంలో గురువారం కామ్రేడ్ బుచ్చన్న అధ్యక్షతన సీఐటీయూ మండల కమిటీ సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఆర్.ఎన్. రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ఏర్పడినప్పటికీ వివిధ రాజకీయ పార్టీలు వారి మేనిఫెస్టోలను ప్రకటిస్తున్న ఆ మేనిఫెస్టోలో కార్మికుల వర్కర్ మేనిఫెస్టో లేదని, కార్మికులకి ఉద్యోగ భద్రత, కనీస వేతనం రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఏ రాజకీయ పార్టీ అయితే కార్మికుల కనీస వేతనాలని మేనిఫెస్టోలో చేర్చకపోతే ఆ పార్టీని ఓడించే విధంగా కార్మికులు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కార్మికులన్నీ రాజకీయ పార్టీలు మోసగిస్తూనే ఉన్నాయని మరోసారి కార్మిక వర్గం మోసపోకుండగా హక్కులను కాపాడే పార్టీలని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింహా, వెంకటేష్, ప్రభాకర్, నాగేంద్రమ్మ, ఆసిరెడ్డి, . రవి, శ్యామ్ సౌన్, రవిప్రకాష్, రవి నాయక్, బల్ నాయక్, వెంకటేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా..

తరలిన నాయకులు

రేవల్లి : వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు ఉమ్మడి గోపాల్ పేట్, రేవల్లి, ఏదుల మండలాల నుంచి వేలాదిమంది నే తలు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. మంత్రి నిరంజన్ రెడ్డి కార్యకర్తలతో కలిసి ఆర్టీసీ బస్సులలో సీఎం సభకు తరలివెళ్లారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



ఆత్మకూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీలను గురువారం ఎన్నుకోవడం జరిగింది. మొట్లంపల్లి గ్రామ అధ్యక్షులుగా బీ. నాగేష్ ,ఉపాధ్యక్షులుగా జి చంద్రన్న ,మేడేపల్లి అధ్యక్షు లుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మేస్త్రి శ్రీను, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ రథయాత్రను విజయవంతం చేయాలని, ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్ర ్మంలో రాష్ట్ర నాయ కులు అజ్జపాగా లక్ష్మణ్, మాసన్న, జగ్జీవన్ రావ్ సంఘం మండల అధ్యక్షుడు జానకి రాములు , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు, నాయకులు సోంబాబు, టాంకి ఆంజనేయులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జోగులాంబగద్వాల, నారాయణపేటజిల్లా కలెక్టర్లు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల / నారాయణపేటటౌన్ : నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం అని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లా కలెక్టర్లు వల్లూరు క్రాంతి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ లతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమా వేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లచే సెక్టార్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ మయాంకు మిత్తల్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైందని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఈవీఎం, వీవీ ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాల్లో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలని, హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలన్నారు. మాక్ పోల్ సర్టిఫికేషన్ పొందాలని, అనంతరం కంట్రోల్ యూనిట్ లో నమోదైన మాక్ ఓటింగ్ ను అన్నింటిని రద్దు చేసి మళ్లీ జీరో వచ్చిన తర్వాతనే కంట్రోల్ యూనిట్ ను ఉదయం 7 గంటల నుంచి పోల్ నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేయాలన్నారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ కౌంటర్ లు శిక్షణ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయడం జరుతుందని, అన్నారు. కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వీవీ ప్యాట్లపై మాక్ పోల్ నిర్వహించే విదానాన్ని పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు వచ్చే సిబ్బందికి ఎన్నికల రోజు తగు సూచనలు చేయాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజున తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తహసీల్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వుడ్ ఈవీఎంలు అందుబాటులో ఉంచాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే శిక్షకులచే నివృత్తి చే న ు కో వా ల ని , ఎ లా ం టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. సెక్టోరి యల్ అధికారులు సామాగ్రినీ సరిచూ సుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఈవీఎం, వీవీ ప్యాట్, కంట్రోల్ యూనిట్లను పోలింగ్ ఆఫీసర్లకు అందజే యాలన్నారు. స్పెషల్ కౌంటర్, జనరల్ కౌంటర్ ఉంటాయని, ఎన్నికల సామగ్రి చెక్ చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 6 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి అనంతరం ప్రిసైడింగ్ అధికారి సంతకం తీసుకో వాలన్నారు. మేల్, ఫిమేల్ శాతం ఎంత ఉందో చెప్పాల న్నారు. ఫామ్-17ఏ క్రాస్ చెక్ చేసుకోవాలన్నారు. 17 -సి జాగ్రత్తగా పరిశీలించి ప్రతి సెక్టోరియల్ అధికారి ఫోన్ ఆన్ లో ఉంచుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పేటలో డీఆర్ డీఓ గోపాల్ నాయక్, డీబీసీడీఓ కృష్ణమాచారీ, ఏ ఓ జాన్ సుధాకర్, గద్వాల అదనపు కలెక్టం (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, అలంపూర్ ఎన్నికల నోడల్ అధికారి ఆర్డీవో చంద్రకళ, మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



జిల్లాలో ఎన్నికల కోడ్ అమలు ..

జోగులాంబ గద్వాల : ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో జిల్లాలో గ్రీవెన్స్ కమిటీకి ఒక రైతుకు సంబంధించిన కేసు వచ్చిందని, రూ 2,00,000 రూపాయలు పట్టుబడగా, రైతు పట్టా పాస్ బుక్ పరిశీలించి నగదును రిలీజ్ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్(రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందం, పోలీసులు పటిష్ట నిఘా నేపథ్యంలో జిల్లాలో ఎఫ్ ఎస్ టీమ్ లు విస్తృత తనిఖీలు చేపట్టారని, మిర్చి పెట్టుబడి కోసం హైదరాబాద్ సెట్ ద్వారా మిర్చి పెట్టుబడి కోసం జమ్మిచెడుకు చెందిన రైతు బ్రహ్మయ్య రూ.2,00,000 రూపాయలను తీసుకొని వస్తుండగా సీజ్ చేశామని, సీజ్ చేసిన నగదుకు సంబంధించిన రైతు అధారాలను బట్టి, భూమి పట్టా పాస్ బుక్, బ్యాంకు కాపీలను జిల్లా వ్యవసాయ అధికారులు ధృవీకరణపత్రం పరిశీలించి తిరిగి ఇవ్వడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యులు జెడ్పీ సీఈఓ కాంతమ్మ, డీటీవో విజయ్ కుమార్, ఫిషరీష్ అధికారి షకీలా బాను తదితరులు నగదును సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

బాధ్యతాయుతంగా .. విధులు నిర్వహించాలి : ఎస్పీ



క్రిష్ణ : పోలీస్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో క్రిష్ణా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీసు స్టేషన్లో ఐదు విధాలుగా ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు. పోలీసు సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పెండింగ్ కేసులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లోని రిసెప్షనిస్టులతో మాట్లాడారు. పోలీసు స్టేషన్‌కి ఎన్ని ఫిర్యాదులు, ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి.. వాటిని ఎలా పరిష్కరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు పెండిగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పని తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు పనిచేయాలని కోరారు.

చెక్‌పోస్టుల తనిఖీ ..

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దులోని చెక్పోస్టులు కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్, చేగుంట చెక్పోస్ట్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో సరిహద్దుల్లో అక్రమ నగదు, మద్యం,బంగారం తదితర విలువైన వస్తువులు రవాణా జరగకుండా చెక్పోస్టుల దగ్గర భద్రత పెంచడం జరిగిందని, కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని అన్నారు. చెక్పోస్ట్ వద్ద పోలీసు అధికారులు, సిబ్బందికి కల్పిస్తున్న సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. సమయానికి అన్ని అవసరాలు సమకూర్చాలని అధికారులకు సూచించారు. ఎస్పీతో పాటు డీఎస్పీ కే సత్యనారాయణ, ఎస్సై విజయభాస్కర్ ఉన్నారు.

నగదు, మద్యం పట్టివేత



క్రిష్ణ : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాష్ట్ర సరిహద్దులోని ఉన్న చెక్ పోస్ట్‌లలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. గురువారం కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చిన కారులో ఎలాంటి ఆధారలు లేకుండా రెండు లక్షల 93 వేల నగదును తరలిస్తుండగా సీజ్ చేసినట్లు క్రిష్ణా ఎస్సై విజయభాస్కర్ తెలిపారు.

మద్యం పట్టివేత..

గోవా నుంచి తెలంగాణ రాష్ట్రంలోకి తరలిస్తున్న 19 బాటిళ్ల గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. గురువారం కృష్ణ సరిహద్దు చెక్పోస్టుల్లో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ కారులో గోవా మద్యంను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి మద్యం విలువ దాదాపుగా రూ.8 వేలు ఉన్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై తెలిపారు.



వెల్ఫేర్ బోర్డు నిధులను .. కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలి

- భవన నిర్మాణ, హమాలీ కార్మికుల సమస్యలను పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలి
- తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్
- సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరు రాములు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని, సమాజానికి సేవ చేస్తున్న అన్ని రకాల హమాలీల సమస్యలను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో హమాలీల సమస్యలను చేర్చాలని సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర నాయకులు వంగూరు రాములు పేర్కొన్నారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం , హమాలీ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశాలను వేర్వేరుగా టీఎన్జీవో హాల్‌లో రామకృష్ణ ఆధ్వర్యంలో, సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బీ, ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయా సమావేశాలకి ముఖ్య అతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు రోజురోజుకీ తీవ్రతరమైతున్నాయని, ముడీ సరుకుల ధరలు పెరగడంతో కార్మికులకు ఉపాధి దొరకకుండా పోతుందని, దీంతో కార్మికులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని, ఉన్న ప్రాంతంలో ఉపాధి లేకపోవడంతో ఆకలి పేదరికంతో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వెల్ఫేర్ బోర్డులో 4200 కోట్ల రూపాయలు ఉన్నా గద్వాల జిల్లాలో వేలాదిమంది నిర్మాణ కార్మికులు పరిహారం కొరకు దరఖాస్తు చేసుకున్న సంవత్సరాలైన పరిహారం ఇవ్వడం లేదని వాపోయారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ డబ్బులు కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండా అందులో 1255 కోట్ల డబ్బులను ఇతర సంక్షేమానికి బదిలీ చేసి వాడుకుందని అన్నారు. ఇది చట్టరీత్య నేరమని, తక్షణమే వాటిని వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని , అలాగే వారి పిల్లలకు ఉన్నత చదువులకు స్కాలర్షిప్లు ఇవ్వాలన్నారు. అలాగే ఇండ్లు ఇళ్ల స్థలాలు నిర్మించి ఇవ్వాలని అలాగే ఆర్థిక శాఖ మంత్రి కార్మిక శాఖ మంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా కార్మికులకు లక్ష మోటార్ బైకులు ఇవ్వాలని వెల్ఫేర్ బోర్డుకి అడ్వైజర్ కమిటీ నియమించాలని కోరారు. కేంద్ర చట్టంలోని చాలా సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డులో తెలంగాణ అమలు చేయడం లేదని ఆరోపించారు. కర్ణాటక, పంజాబ్ , హర్యానా, ఢిల్లీ, కేరళ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో భవనిర్మాణ కార్మికుల సమస్యలను చేర్చాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులకు హమాలీ కార్మికుల మేనిఫెస్టోను వినతి పత్రం రూపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా సమావేశాల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి , హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బీ. ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి కే. నరసింహ జిల్లా కమిటీ సభ్యులు రాజన్న, మాచర్ల నరసింహులు, గంగన్న, ధరూరు నరసింహ, సవారి, నూర్ అహ్మద్ , సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, కమిటీ సభ్యులు సీతారాములు, నర్సిములు , శాంతిరాజు, కిష్టన్న ,అంజి , ఆనంద్, సత్తన్న, ఈదన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.